
వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం 14 ఏప్రిల్ 2026



## శివాలయంలో మెరవణి

ప్రొద్దుటూరు అర్బన్,ఏప్రిల్ 13, ప్రభాత వార్త

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో సోమవారం సాయంత్రం దేవస్థానం వారిచే స్వామి అమ్మవార్ల మిరవణి ఆలయం లోపల నిర్వహించారు. భక్తాదులందరూ స్వామి వారి యొక్క సేవలో పాల్గొని స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణా ధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.





రాష్ట్ర రైత సాధికారత సంస్థ వారు ప్రచురించిన.. విత్తన గుళికలు/బంతుల ద్వారా ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ (పిఎండీస్) సాగు విధానం మార్గదర్శకాలు, డ్రాట్ ప్రూఫింగ్ మోడల్, హాఫ్ మూన్ మోడల్.. కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, ఎపి సిఎన్ఎఫ్ డిపిఎం ప్రవీణ్ కుమార్, డ్వామా, డీఆర్డీఏ పిడీలు ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి ్ర, తదితరులు.

### క్షేత్ర స్థాయిలో గుర్తించిన సమస్యలను

# స్థానికంగానే పరిష్కరించాలి





కడప, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని.. క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి, అక్కడే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, డిఆర్వో మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయానికి కట్టుబడి ప్రతి శాఖ జిల్లా అధికారితో పాటు ఆయా శాఖల మండల స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి స్థానికంగానే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అర్జీదారుల వినతులను మండల స్థాయిలోనే స్వీకరించి పరిష్కరించాలన్నారు. వేసవి మండుటెండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పెంచాలన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు.. ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ.. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ విషయంలో తహసీల్దార్లు, శాఖాధిపతులు ఎల్లపుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాల యాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్య కలాపాలకు సంబంధించి.. ఆన్‌లైన్‌లో కార్యాలయ కరస్పాండింగ్ విధానం మరింత పటిష్టంగా, పారదర్శకంగా సాగాలన్నారు.

## వైకాపా అరాచకాలను ఎండ కట్టాలి

### పార్టీ శ్రేణుల చేతుల్లోనే పటిష్టత.. టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ రాజు

రాజంపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రాజంపేట నియోజవర్గంలో పార్టీ పటిష్టత పార్టీ శ్రేణుల చేతుల్లోనే ఉంటుందని వైకాపా రాజకాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు అన్నారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం రాజంపేట మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి చమర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో వైసిపి నాయకులు పాల్పడిన భూ అక్రమాలను ,అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన బాధ్యతగా స్వీకరించి పనిచేస్తానన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని కోరారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన ఉచిత మెగా వైట్ కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాప్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనసయ్య నాయుడు, చంగల్ రాయుడు, అనసూయమ్మ, ముళ్లగూర సుబ్రహ్మణ్యం, గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్, మండల క్లస్టర్ ఇన్చార్జ్లు,యూనిట్ ఇన్చార్జులు , గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.గన్నే ను సన్మానించిన జగన్ రాజు తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలను, పార్టీ విధానాలను, పార్టీ యాప్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తురాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంక్ సాధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య ను జగన్మోహన్ రాజు ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో రాజంపేటకు పేరు ప్రతిష్టలు తీసుకోచ్చేలా కృషి చేసినందుకు అభినందించారు.



టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

## కారు బోల్తా పడి...

గోపవరం. ఏప్రిల్ 13. ప్రభాతవార్త.

గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ నుండి బద్వేలుకు వస్తూండగ శ్రీనివాసపురం గోపవరం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరలో సాయంత్రం 4:30 గంటలకు కారులో ప్రయానిస్తున్న ఇద్దరు వ్యక్తులు వస్తూ స్పీడ్ కంట్రోల్ చేసుకోలేక కారు అదుపుతప్పి, కారు బోల్తా పడి కారులో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి ప్రమాద స్థలంలో మరణించగా మరియు మరొక వ్యక్తి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన తర్వాత మరో వ్యక్తి మరణించినాడు. మొత్తము ఇద్దరు మరణించినారు. ఇద్దరు వ్యక్తుల వివరాలు కనుగొనగా ఒకరు కోటపాటి చెన్నకేశవులు వయస్సు: 24 సం" రాలు తండ్రి: చెన్నయ్య ఎస్. వెంకటాపురం గ్రామం అట్లూరు మండలం రెండో వ్యక్తి. నాగదాసరి శివ చందు, 22 సం:లు తండ్రి , అయ్యావారయ్య, కృష్ణదేవరాయనగర్, బద్వేలు టౌన్. అనువారు స్పీడ్ కంట్రోల్ చేసుకోలేక కారు అదుపుతప్పి, గోపవరం తహసీల్దార్ ఆఫీస్ దగ్గర, కారు బోల్తా పడి కారులో వస్తున్న ఇద్దరు చనిపోయినారు. బద్వేల్ రూరల్ పోలీస్ బృందం దర్యాప్తు చేస్తున్నారు శోకసముద్రంలో రెండు కుటుంబాల బంధువులు.







### 15న జలధార అవగాహన కార్యక్రమాన్ని

# విధిగా నిర్వహించాలి

బద్వేలు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

జలమే సంపద, జలమే జీవనాధారం అన్న సత్యాన్ని ప్రజలు గుర్తెరిగేలా 15వ తేదీన జలధార అవగాహన కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో.విధిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గుర్తెరిగి నీటి భద్రతా బాధ్యతలో సాగునీటి సంఘాలు కీలక పాత్ర పోషించేలా చర్యలు చేపట్టాలని బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా.. సోమవారం రాత్రి బద్వేలు ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. 'జలధార నీటి భద్రతసాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళికపై ఈ నెల న్15న అవగాహన కల్పించే కార్యక్రమంపై.. సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో నీటి భద్రత అందరి బాధ్యతగా భవించాలన్నారు. నీటి భద్రత మన అందరి సమిష్టి బాధ్యత అని, ఈ విషయంలో జిల్లాలోని సాగు నీటి సంఘాల బాధ్యత అత్యంత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టడం జరుగుతోందన్నారు. జలధార కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 15న ప్రతి గ్రామంలో జల చిత్రపటం ఆవిష్కరణ చేసి గ్రామంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జలాధార కార్యక్రంలో నీటి వనరుకు సంబంధించి చర్చ జరగాలన్నారు. భూగర్భజల శాఖ వారు అందించే ఒక వాటర్ ఆడిట్ రిపోర్టు ఆధారంగా ప్రతి గ్రామంలో, గ్రామ సచివాలయంలో విలేజ్ టెక్నికల్ అసిస్టెంట్ సహాయంతో జల వనరులకు సంబంధించి జల చిత్ర పటాన్ని తయారు చేయాలన్నారు. 15వ తేదీన ఉదయం 10 గంటలకు జలాధార కార్యక్రమ ఉద్దేశ్యాన్ని చిత్రీకరించాలన్నారు. ఆ గ్రామంలో ప్రధాన నీటి వనరు, చెరువులు, కాలువల అనుసంధానం ఉందా, ఫీడ్ ఛానెల్స్ వున్నాయా ? అనే అన్ని అంశాలకు సంబంధించి.. రాంగోలి చిత్రంగా ఏర్పాటు చేసి.. గ్రామస్తులను ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలను మరింత ప్రధాన్యతతో పటిష్టంగా చేపట్టాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ ్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీఓ కార్యాలయం నుండి ఆర్డీవో చంద్ర మోహన్, డ్వామా, డీఆర్డీఏ, భూగర్భ జల, మైనర్ ఇరిగేషన్ సంబందిత అధికారులు హాజరవ్వగా మండలాల నుండి డ్వామా సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితునికి

## 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేలు జరిమానా

కడప, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిర్మించడానికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఐదువేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ విశ్వనాథ్ సోమవారం తెలిపారు కమలాపురం మండల పరిధిలో 2021 జులై 2న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు పల్లా వెంకట విద్యా కిరణ్ కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఐదువేల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు సోమవారం సాయంత్రం మీడియాకు వివరాలను వెల్లడించారు మహిళలపై జరిగే నేరాలపై పోలీసు శాఖ కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు ముద్దాయికి శిక్షపడేలా చేసిన పోలీసులకు అభినందించారు. కేసును పరిశీలించగా మండల పరిధిలోని బాధితురాలు ఇంటి దగ్గరకు తన పన్నీపితం పోయిన ముద్దాయి ఆ సమయంలో బాధితురాలు ఇంటిలో ఎవరూ లేని విషయాన్ని గమనించి ఎలాగైనా బాధితురాలని శారీరకంగా అనుభవించాలనే ఉద్దేశంతో మాయమాటలు చెప్పి ఇంటిలోనికి తీసుకొని పోయి తన సెల్ ఫోను బాధితురాలికి ఇచ్చి చూసుకుంటూ ఉండమని చెప్పి బాధితురాలిపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించగా బాధితురాలు గట్టిగా అరిచి కేకలు వేయడంతో బాధితురాలు ఇంటిలో నుండి పరారైన ముద్దాయి ఈ కేసు విషయమై అప్పటి ఎస్సై తులసి నాగ ప్రసాద్ కేసు నమోదు చేయగా పూర్తి ఆధారాలతో ముద్దాయిని అరెస్టు చేసి తదుపరి కోర్టులో చేయడమైనది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ ప్రవేశపెట్టిన సాక్షాలను మరియు దర్యాప్తు అధికారుల నివేదికలను నిలిచితంగా పరిశీలించిన జిల్లా జడ్జి నిందితులపై మోపబడిన నేరం రుజువైనట్లు నిర్ధారించారు మరియు పరిహారం కింద డబ్బు ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్ ని ఆదేశించినారు ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన గారాహార శిక్ష మరియు ఐదువేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా 17 మంది సాక్షుల సాక్షాలను కోటివారికి సమర్థవంతంగా వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్ ఈ కేసును పూర్తి ఆధారాలతో సమగ్ర విచారణ జరిపి చార్జిషీట్ ఫైల్ చేసిన అప్పటి కడప ఎస్డిపిఓ సునీల్ ని సాక్షులను సకాలంలో హాజరు పెట్టేలా పరవశించిన కమలాపురం సిఐ మోహన్ను వీరికి సహకరించిన కోర్టు మానిటరింగ్ సేల్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నీటి పొదుపుతో భూగర్భ జలాల పెంపు

బద్వేలు రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

నీటి పొదుపును ప్రతి ఒక్కరూ పాటించి భూగర్భ జలాలను పెంచి నీటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు.సోమవారం బద్వేల్ మండలంలోని చింతలచెరువు గ్రామంలో నిర్వహించిన 'జలధార' కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ, టీడీపీ ఇన్‌చార్జి కె. రితేష్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా 'జలధార'ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు, నీటి సంఘాల చైర్మన్లు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చెరువులు ఆక్రమణకు గురై ఉంటే వెంటనే తొలగించాలని, చెరువుల చుట్టూ కంచలు ఏర్పాటు చేయాలని, తూములు, కాలువలు, కట్టలు దెబ్బతిన్న చోట మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. వేసవికాలంలో రైతులు తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని, వర్షాకాలంలో చెరువులు, వాగులు, కుంటల్లో చేరే నీటిని వృథా కాకుండా సంరక్షిస్తే భూగర్భ జలాలు పెరిగి నీటి సమస్య తగ్గుతుందని పేర్కొన్నారు. 100 రోజుల ప్రణాళికను అధికారులు సవాలుగా తీసుకుని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. తాగునీరు వృథా కాకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమోహన్, తహసిల్దారు మున్నీ, ఎంపీడీవో రమణారెడ్డి, ఇరిగేషన్ డీఈ వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుప్రజ, కూటమి నాయకుడు రోశన్న, నీటి సంఘాల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# పార్కు అభివృద్ధికి సహకరించండి

### నిర్వహణ లేక ఎండిపోతున్న పార్కు
### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న వైనం
### అభివృద్ధి చేయాలంటున్న పట్టణ ప్రజలు

**పీలేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
గత ప్రభుత్వ హయాంలో దినదినాభివృద్ధి చెందుతున్న పీలేరు పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన పార్క్ ను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి కృషితో ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్లగా పీలేరు పట్టణంలో పిల్లల ఆట విడుపుకు, పెద్దల విశ్రాంతికి, వాకింగ్ చేసుకోవడానికి పార్కు లేకపోవడంతో చాలా నిరుత్సాహంగా ఉండేవారు. ఇలాంటి తరుణంలో ప్రత్యేక చొరవ చూపి పార్క్ (శ్రీ కాశీ విశాలాక్షి ఉద్యానవనం) ఏర్పాటు చేశారు. పీలేరు పట్టణం నడిబొడ్డున కోటపల్లె జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఎదురుగా సర్వే నెంబరు 493 లో రెండెకరాల స్థలం పార్క్ కోసం కేటాయించారు. ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పార్కు కావాల్సిన స్థలాన్ని అభివృద్ధి చేశారు. సుమారు రూ.20 లక్షలతో ఈ స్థలంలో పెద్దలకు అనుగుణంగా వాకింగ్ ట్రాక్లలు, విశ్రాంతి బల్లలు ఏర్పాటు చేశారు. ఆహ్లాదకర వాతావరణం నింపడానికి వివిధ రకాల ఆకర్షణీయమైన పూల మొక్కలు, పచ్చదనం నింపేలా స్పాంజ్ గ్రాస్ ఏర్పాటు, చిన్న చిన్న ఫంక్షన్లు నిర్వ హించుకోవడానికి ఓపెన్ ఆడిటోరియం కూడా అందుబాటులోకి తెచ్చారు.

**కూటమి ప్రభుత్వంలో రాజకీయ గ్రహణం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పార్కు కు రాజకీయ గ్రహణం పట్టుకుంది. పార్క్ నిర్వహణ గూర్చి పూర్తిగా విస్మరించడంతో రోజురోజుకి దయనీయంగా మారింది.. ప్రస్తుతం పార్క్ గ్రాస్, మొక్కలు మొత్తం ఎండిపోయిన పరిస్థితి నెలకొంది. పిల్లల ఆటవిడపు వస్తువులు, కూర్చుని సేద తీరే బల్లలు విరిగిపోయాయి. రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు కూడా వెలగకపోవ డంతో పార్క్ అందకారంలోకి వెళ్లి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది.

**నిర్లక్ష్యంతో నిర్వీర్యం**

గత ప్రభుత్వ హయాంలో పార్కును అన్ని విధాల అభివృద్ధి చేసి ఆహ్లాదకర వాతావరణం నింపారు ఇక్కడ వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడానికి పిల్లలు పెద్దలకు ఆటవిడుపు కొరకు ఎంతగానో పార్కు ఉపయోగపడేది అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పార్కు గురించి పట్టించుకోవడంలో నిర్వీర్యమైన పరిస్థితి కనిపిస్తోంది.



కాలనీ చిన్న పీలేరు.

**అభివృద్ధిని విస్మరించారు**



అందరికీ ఉపయోగకరంగా ఉన్న పార్కును విస్మరించడం సరికాదని గత ప్రభుత్వంలో పీలేరు పార్కుకు ను ప్రారంభించడంతో ఎక్కడ వాకింగ్ చేసుకోవడానికి వీలుగా ఉండేది ఎలాంటి భయం లేకుండా మహిళలు కూడా వాకింగ్ చేసుకుంటున్నారు చిన్న పిల్లలు ఆటవిడుపుకు పెద్దలకు వాకింగ్ ట్రాక్ ఉండేది దీంతో చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందాన్ని ఆస్వాదించేవారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కు అభివృద్ధి చేయాలని కోరుచున్నారు.

టిఎల్ వెంకటేష్ పీలేరు.

**పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు**



పీలేరు పంచాయతీ పరిధిలోని పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. పంచాయతీ నిధులతో ఇద్దరు వాచ్మెన్లను ఏర్పాటు చేస్తాం. అలాగే పార్కులో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం నింపడానికి పంచాయతీ నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాం.

బ్రహ్మానందరెడ్డి, ఈఓ, పీలేరు

## అంటరానితనాన్ని అణిచివేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**లక్కిరెడ్డిపల్లి మార్చి 13 ప్రభాతవార్త**
అంటరానితనాన్ని అణిచివేసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని సోమవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు 1891లో జన్మించి భారత దేశ మొట్టమొదట న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా నిలిచి మహిళలు దళితులు కార్మికులు వారి హక్కుల కోసం పోరాడి వారికి స్వేచ్ఛ కల్పించిన గొప్ప మహనీయుడు అంబద్కర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఉపాధ్యాయు లు షర్ఫుద్దీన్ రాజశేఖర్ నాగయ్య నరేష్ బాబు శ్రీనివాసులు రామ్మోహన్ రామ్మోహన్ నాయక్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**కేవీ పల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
ఆదర్శ పాఠశాల కె.వి పల్లి యందు 2026 27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి అప్లికేషన్లు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ మూడే శీను నాయక్ ఓ ప్రకటనలో తెలియజేశారు.. మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎంఈసి నాలుగు గ్రూపులు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేయడానికి చివరి 300426 అని ఓసి, బిసి వారు 200 రూపాయలు ఎస్సీ, ఎస్టీ వారు 150 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాసు చేసుకోవాలి అన్నారు.



ప్రిన్సిపాల్ మూడే శ్రీను నాయక్

## అందరి చూపు ఆకాశం వైపు..!

### భానుడిని చుట్టిన వలయం

**చౌడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
ఉదయాన్నే భగభగమంటూ నిప్పులు కక్కే సూర్యుని చుట్టూ వలయాలు ఏర్పాడ్డాయి. తొలుత ఒక వృత్తం ఆతర్వాత మరో వృత్తం ఈ విధంగా నాలుగు వృత్తాలు భానుడిని చుట్టేశాయి. ఒక వృత్తం మరో వృత్తం మధ్యలో మబ్బులు కమ్ముకొని వుంది. ఆకాశంలోని ఈ వింతను చూసేందుకు అందరూ ఎగబడ్డారు.



సూర్యుడి చుట్టూ ఏర్పడ్డ వలయం

## నాటి దొరతనానికి నిదర్శనం నేటి రాజగోపురం

**చౌడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
శతాబ్దాల తరబడి ఈ ప్రాంతం జమీందారుల ఏలుబడిలో వుండేది. పుంగనూరు కేంద్రంగా జమీందార్లు పాలించేవారు. పలు గ్రామాలు వారిపేరున ఇప్పటికీ పిలువబడుతున్నాయి. స్థానికంగా వెలసిన శ్రీఅభీష్టద మృత్యుంజయుని ఆలయాన్ని జమీందారు చిక్కరాయలు 600యేళ్ళ క్రితం నిర్మించారు. అప్పట్లో ఆలయం ముందు 52అడుగుల ధ్వజ స్తంభాన్ని నిలబెట్టలేక జమీందారు చిక్కరాయలు పుంగనూరు వెనుతిరిగాడు. ఆలయ నుంచి కిలోమీటరు దూరం వెళ్ళగానే మార్గం మధ్యలో ఓ బ్రాహ్మణుడు ఎదురుపడి నిరాశతో వెళ్ళొద్దు వెనుతిరిగి చూడమని చెబుతాడు. వెంటనే జమీందారు చూసేసరికి అక్కడ ధ్వజ స్తంభం నిలబడివుంటుంది. ఆ వెనువెంటనే బ్రాహ్మణున్ని చేస్తే ఆయన మాయమవుతాడు. సాక్షాత్తు పరమశివుడే ప్రత్యక్షమై ధ్వజ స్తంభాన్ని ఎత్తించాడనిబ్రాహ్మణుడు కనిపించిన ప్రదేశంలో ఓ కోనేరు తవ్వించి, రాజగోపురాన్ని ఏర్పాటు చేసాడు. ప్రస్తుతం దొరబావిగా పిలువబడుతూ నాటి దొరతనానికి నిదర్శనంగా నిలబడింది. ఆయనచే నిర్మితమైన కోనేరు రాజగోపురం చెక్కుచదరకుండా నాటి పాలకులను గుర్తుకు తెప్పిస్తున్నాయి. ఇటీవల పుష్కరిణిలో పూడికతీత పనులు చేయించారు. అదే విధంగా రాజగోపురం, పుష్కరిణీ సముదాయంలో ప్రహరీతోపాటు పార్కును ఏర్పాటు చేస్తే ఆహ్లాదకరంగా వుంటుందని ప్రకృతి ప్రియులంటున్నారు.



జమీందారీ తనానికి నిదర్శనంగా రాజగోపురం

## ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో ఆలిండియా 6వ ర్యాంక్

### అద్వైత గురుకులం విద్యార్థిని చరిత ప్రతిభ

**గాలివీడు: ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**
ఎడుహంట్ ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో అద్వైత గురుకులం విద్యార్థిని తన్నీరు.చరిత (9వ తరగతి) ఆలిండియా స్థాయిలో 6వ ర్యాంక్ సాధించింది. ఈ విషయాన్ని పాఠశాల చైర్మన్ ఇంద్రసేన, డైరెక్టర్ రామకృష్ణ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలో భాగంగా ఇటీవల వెలువడిన ఫలితాల్లో చరిత అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఈ ఘనతను అందుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధిస్తున్నారని తెలిపారు.



## పిల్లలకు ఆరోగ్య పోషణ మహా బలం



**పెద్దమండెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
మండలంలోని కంచర్ల యూపీ స్కూల్ నందు అంగన్వాడి పిల్లలకు పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలకు పోషక ఆహారంతోనే ఆరోగ్యం ఉంటుందని సూపర్వైజర్ నౌజియా బేగం అన్నారు సోమవారం పిల్లలతో వారి సంరక్షకులతో సమావేశమై విద్యార్థులకు అందించాల్సిన పోషకాల గురించి వివరించారు పిల్లల ఆరోగ్యం బసవపదార్థాలు తినడం వలన బలం వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిరోజు పిల్లలకు వర్మక పదార్థాలు అందించాలని నిర్వాహకులకు అంగన్వాడి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడికోట శ్రీకాంత్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకో నిన్ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

### శ్రీకాంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చిన టిడిపి నాయకులు



రాయచోటి ఏప్రిల్ 13 ప్రభాతవార్త రాయచోటి నియోజకవర్గంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి తగదని టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నాగేంద్ర నాయుడు, జయరాం రెడ్డి, ఎన్నారై కువైట్ ట్రెజరర్ ఎనుకొండ నరసింహనాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు రాయచోటి టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 15 ఏళ్ల పాటు రాయచోటి ఎమ్మెల్యేగా పనిచేసిన శ్రీకాంత్ రెడ్డి చేయని అభివృద్ధి 22 నెలల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేసి చూపించారన్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, తాగు, సాగునీరు, విద్యుత్ సమస్య తోపాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అతి తక్కువ కాలంలో చేసి చూపించిన ఘనత మంత్రి రాంప్రసాద్ రెడ్డి కే దక్కుతుందన్నారు. వైసిపి హయాంలో జగనన్న కాలనీల పేరిట వైసీపీ నాయకులు భూ కబ్జాలకు పాల్పడి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని స్వాహా చేశారని ఆరోపించారు. అర్హులైన వారికి కాకుండా కావాల్సినవారికి కావాల్సినంత ప్రభుత్వ భూమిని కట్టబెట్టి రియల్ మాఫియా కు పాల్పడ్డారని ఆరోపించారు. నేడు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడే తీరు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఇకనైనా నిరాధారణ ఆరోపణలు మానుకొని రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలని శ్రీకాంత్ రెడ్డి కి హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీనివాసు రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి ఇజ్తిమాకు మూడు ప్రత్యేక వైద్య బృందాలు

### డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య




**మదనపల్లెక్రైమ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**
కలికిరి పట్టణంలో ఈనెల 15, 16 తేదీలలో జరగనున్న ఇస్లాం ధార్మిక మహాసభల (ఇజ్తిమా) కోసం అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మూడు ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య వెల్లడించారు. ప్రతి బృందంలో ఒక డాక్టర్, ముగ్గురు సహాయక సిబ్బంది ఉంటారన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బ నివారణ మందులు, బి.పి. మీటర్లు, గ్లూకో మీటర్లు, సెలైన్ స్టాండ్లు మరియు అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుతామన్నారు. మేడికుర్తి, నగరిమడుగు, కందూరు, చింతపర్తి, బురకాయలకోట, రేగళ్ళు, తలపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సిబ్బందిని ఇక్కడకు కేటాయించామన్నారు. అదనంగా 108 వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కలికిరి, వాయల్పాడు సామాజిక ఆరోగ్య కేంద్రాలు పూర్తి స్థాయిలో సేవలందించడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఇజ్తిమా కమిటీ విజ్ఞప్తి మేరకు ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన డాక్టర్ లక్ష్మీనరసయ్య, ముస్లిం సోదరులు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు తంబళ్లపల్లెలో విద్యుత్ అంతరాయం

**తంబళ్లపల్లె ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం లో పురాతన విద్యుత్ సరఫరా స్తంభాలు, లైన్లు మార్పు తోపాటు పలు మరమ్మత్తు పనులు దృశ్య మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె కేంద్రంలోని కార్యాలయ అధికారులు , వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గుర్తించి విద్యుత్ శాఖ మరమ్మతులకు సహకరించగలరని ఓ ప్రకటనలో ఆయన కోరారు.

## నేడు ఘనంగా సమరసత మూర్తుల జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



**లక్కిరెడ్డిపల్లి మార్చి 13 ప్రభాత వార్త**
నేడు మంగళవారం లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో సభా భవనం నందు సమరసత మూర్తుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు జై భీమ్ జిల్లా అధ్యక్షుడు చెంచర్ల ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు అంతేకాకుండా నేడు జరగబోయే కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మదన్మోహన్, ఎంపీడీవో రెడ్డయ్య తాసిల్దార్ క్రాంతికుమార్ సిఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ అన్ని పార్టీల సీనియర్ నాయకులు తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చిన్నపిల్లలను ఈతకు వెల్లడివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి



**లక్కిరెడ్డిపల్లి మార్చి 13 ప్రభాతవార్త**
చిన్నపిల్లలను ఈతకు వెళ్ళనీకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ గోల్కొండ శోభ తెలిపారు సోమవారం కొంతమంది పిల్లలు మద్దిరేవుల కోరంపేట క్వారీలు గుంతల వద్దకు వెళ్లి ఈతాడుతుండగా పోలీస్ సిబ్బంది అక్కడ వెళ్లి పిల్లలను తీసుకువచ్చి తమ తల్లిదండ్రులకు అప్పజెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత నేర్చుకోవాలి అనుకున్న పిల్లలు తల్లిదండ్రులు ఆధ్వర్యంలోనే వీత నేర్పించాలన్నారు వేసవి సెలవుల్లో పిల్లలను క్వారీలు బావులు చెరువులు వద్దకు ఎల్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ మధ్యకాలంలోనే నాలుగు ఐదు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త తీసుకొని బావల బతుకు వెల్లనివ్వకుండా చూడాలన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ

**పీలేరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
బుధవారం కొత్తపేట నుండి రత్నం స్కూల్ వరకు కిలోమీటర్ పైగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు పట్టణంలో నేషనల్ హైవే ఆర్వోబి బ్రిడ్జి పనులు జరుగుతున్న క్రమంలో ట్రాఫిక్ ఎక్కువ కావడంతో వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయం రోడ్డుగా కొత్తపేట నుండి చిత్తూరు రోడ్డు లోకి సులువుగా చేరుకునేందుకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే భూమి పూజ చేయనున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## వడదెబ్బ-నివారణ చర్యలపై అవగాహన



**పెండ్లిమర్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**
పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్లటూరు గ్రామంలో వై ద్యాధికారి ఆదేశాల మేరకు 'వడదెబ్బ-నివారణ జాగ్రత్తలు' గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్ఈవో శ్రీదేవి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ఉపాధి కూలీలు మరియు పొలాల్లో పనిచేసే వారు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటిం చాలని ప్రజలు బయట పనులు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటలపైన చేసుకోవాలన్నారు. అత్యవసరంగా బయటకు రావాల్సి వస్తే గొ డుగు, తలపాగా, తెల్లని నూలు వస్త్రాలు తలకు చుట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సుమలీల, ఏఎన్ఎం శ్యామల, ఆశా, కల్పన పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో పీజీయో థెరపీ సేవలు

### ఎంఈఓ రెడ్డి భాషా



విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న వైద్యురాలు

**కేవీ పల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
కే.వి.పల్లి మండలం భవిత కేంద్రంలో ప్రతి సోమవారం పీజీయో థెరపీకి సంబందించి వైద్యురాలు కోమల ఆధ్వర్యంలో పీజీయో థెరపీ చేస్తున్నట్లు మండల విద్యా శాఖ అధికారులు పి.రెడ్డి భాష , కె. సుబ్రమణ్యం రెడ్డిలు తెలియచేశారు. ఈ కేంద్రంలో పీజీయో థెరపీ కి అవసరం అయిన సెర్బిల్ పాలసీ, లోకో మోటర్ వైకల్యం, శారీరక ఎదుగుదల సమస్యలు, పోలియో కండరాల క్షీణత,పుట్టుక తో వచ్చే వైకల్యాలు,వెన్నుముక సమస్యలు,కీళ్ల నొప్పులు మరియు బిగుతూ వంటి సమస్యల ఉన్న విద్యార్థుల కు పీజీయో థెరపీ చేస్తున్నట్లు తెలియచేశారు. ఈ అవకాశాన్ని అవసరం అయిన విద్యార్థుల తల్లి తండ్రులు అందరూ వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియచేశారు.

## మేతకోసం తరలుతున్న మూగ ప్రాణులు

### పోషణ భారమంటున్న రైతులు



**చౌడేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
వేసవిలో గ్రాసం కొరత రావడంతో మూగ జీవాలను మేత కోసం ఊరూరా తరలిస్తున్నారు. రైతులకు గొర్రెల పోషణ భారం కావడంతో ఇతర ప్రాంతాలకు తంలిస్తున్నారు. చుట్టుపక్కలున్న అడవులు నశించి పోవడంతో జీవాలకు మేత కరువైందనీ, వాటిని ఎలాగైనా బతికించుకోవాలని పక్క రాష్ట్రాలకు వలస వెళ్ళాల్సి వస్తుందని రైతులు వాపోయారు. కర్ణాటక రాష్ట్రంలో మేత వుందని తెలియడంతో గొర్రెలను తరలించుకొని వెళుతున్నారు. గ్రాసం కొరత అధికంగా వుండటంతో పశుపోషణ భారమై కొందరు రైతులు పశువులను కసాయి కూపాలకు పంపుతున్నారనీ, గతంలో విధంగా పోషణా శిబిరాలు ఏర్పాటు చేసి రైతులను పాడి, గొర్రెల సందపను కాపాడాలని వారు కోరుతున్నారు.

## అమరావతికి అండగా నిలిచిన కేంద్రానికి కృతజ్ఞతలు



**తంబళ్లపల్లె ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**
ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతికి అండగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి తంబళ్లపల్లె మండల పరిషత్ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉదయం ఏవో థామస్ రాజా ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర ఏకైక మన రాజధాని అమరావతి కృతజ్ఞత పోస్టర్ను ఆవిష్కరించారు. రాష్ట్ర రాజధాని అమరావతి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని నేడు మనతోపాటు మన భావితరాలు రాష్ట్ర రాజధాని అమరావతిగా చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పివి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ఆఫీస్ సబార్డినేట్లు నాగరాజు, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## వింత వ్యాధితో గొర్రె పిల్లల మృతి

### అందుబాటులో లేని పశు వైద్యాధికారి



**పెద్దమండెం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**
మండలంలోని కలుచర్ల వడ్డేపల్లికి చెందిన రైతు వలిపి రెడ్డప్పకు చెందిన రెండు గొర్రె పిల్లలు సోమవారం ఉదయం ఉన్నట్టుండి ఒకటి మృతి చెందగా రెండవది కూడా అలానే పరిస్థితిలో ఉండగా పెద్దమండెం పశు వైద్యశాలకు మధ్యాహ్నం 12 గంటలకు రాగా పశువైద్యాధికారి ఉస్మాన్ అందుబాటులో లేకపోవడంతో అక్కడ సిబ్బందిని అడిగాం డాక్టర్ ఇంకా రాలేదని అన్నారు దీంతో తిరిగి సాయంత్రం 4:30 గంటలకు వచ్చి ఆసుపత్రి దగ్గరికి విచారిస్తే డాక్టర్ రాలేదన్నారు దీంతో ఫోన్లో మాట్లాడక గొర్రె పరిస్థితిని వివరించాము డాక్టర్ సమయం అయిపోయిందని ఇప్పుడు వచ్చి చూడడం కుదరదని అన్నారు దీంతో బ్రతిమాలిన ప్రయోజనం లేకపోయింది అనంతరం చేసేదిలేక గొర్రె పిల్లను తీసుకొని వెను తిరిగి వెళ్ళిపోయాం డాక్టర్ నిర్లక్ష్యంతో రెండు మేక పిల్లలు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం గ్రీవెన్స్ డే అయిన సోమవారం కూడా డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో మా గొర్రె పొలాలు మృతి చెందాయని రైతు వాపోయాడు . ఉన్నట్టుండి ఊపిరి దిగబట్టడం డొక్కలు ఎగవేయడం కొద్దిసేపటికి ఉన్నట్టుండి మృతి చెందడం జరుగుతుంది ఉదయం ఒకటి చనిపోగా రెండవది తీసుకొని ఆసుపత్రికి వస్తే అక్కడ డాక్టర్లు అందుబాటు లేకపోవడం ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా మాట్లాడడం ఏమీ చేయలేని స్థితిలో వెనుతిరిగిపోవడం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి డాక్టర్ల సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

## రేపు గ్రామ పంచాయతీ గేట్ వేలం పాట

**లక్కిరెడ్డిపల్లి: ఏప్రిల్ 13 ప్రభాత వార్త**
రేపు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ గేట్, 4 షాపింగ్ కాంప్లెక్స్ రూములకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ గేట్ వేలంలో పాల్గొన దలచిన వారు ముందుగా 1,00,000 రూపాయలు దరావత్తు, షాపింగ్ కాంప్లెక్స్ రూములకు 20,000 దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో దక్కించుకున్నారు వేలం పాట నగదు మొత్తాన్ని పంచాయతీకి చెల్లించి తగిన రసీదు పొందాలన్నారు. ఒకవేళ వేలం పాట దక్కించుకొని వారికి దరావత్తు చెల్లించిన నగదును తిరిగి చెల్లిస్తామన్నారు. కాబట్టి వేలంలో పాల్గొనదలచిన వారు పంచాయతీ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనాలన్నారు.

## హిందూ బంధువులం,
# శ్రీరాముని సేవకులం..



**సుండుపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పెద్దినేనికాల్వ గ్రామం తోటిపల్లి శ్రీ సీతారామాల్నయ నిర్మించటం కొరకు కష్టించిన కష్టం నేటికీ తొలి అడుగు పడిందని ఇందుకు పెద్ది నేనికాల్వ కాలువ గ్రామం తోటి పల్లి ప్రజలే కాకుండా గ్రామ, మండల, జిల్లా, మన రాష్ట్రం, మన దేశమే కాకుండా ఇతర దేశాల నుండి కూడా మన తెలుగు ప్రజలు హిందూ భక్తులు ఈ గుడి కోసం సహాయం చేసి మన "హిందూ బంధువ్నుల శ్రీరాముని సేవకులరతరఫున సహాయం మరియు కొమ్మూరి. మల్లికార్జు నరెడ్డి సహాయ సహకారాలతో శ్రీ సీతారామాలయం పునాదులు వేసు కోవడం జరిగిందని ఆలయ కమిటీ ప్రసిడెంట్ పాల.రెడ్డెయ్య తెలియజేసాడు.ఈరోజు నుండి 6 నెలల లోపల మా గుడి పూర్తి అయ్యే విధంగా ప్లాన్ చేసుకోవడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు శ్రీవాణి ట్రస్టు ద్వారా మాకు 15 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేసారు.

## కౌమార దశలో గర్భం
## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం




**నందలూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

నందలూరు జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కౌమార దశలో గర్భం (13 నుండి 19 సంవత్సరాల మధ్య) మరియు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శరత్ కమల్ సోమవారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ శరత్ కమల్ మాట్లాడుతూ, 13 నుండి 19 సంవత్సరాల వయస్సులో శరీర మరియు మానసిక ఎదుగుదల పూర్తి స్థాయిలో ఉండదని, రక్తహీనత వంటి సమస్యలు అధికంగా ఉంటాయని తెలిపారు. అందువల్ల ఈ వయస్సులో గర్భం దాల్చడం వల్ల కాన్పు సమయంలో తీవ్ర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ, వివాహానికి చట్టపరమైన వయస్సు మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకట నారాయణ, ఏఎన్ఎం అంజనమ్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జంక్ ఫుడ్ వలన అనారోగ్య సమస్యలు అధికం



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు అధికమవుతాయని వాటికి దూరంగా ఉండాలని ఐసిడిఎస్ స్వరాజ్యనగర్ సెక్టర్ సూపర్వైజర్ శాంతకుమారి తెలిపారు. సోమవారం వాజపేయి నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు, గర్భిణీలకు బాలింతలకు రసాయనాలతో చేసిన జంక్ ఫుడ్ తినడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని ఆమె తెలిపార. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని, ఇంటిలో చేసిన ఆహారం వలన మంచి పౌష్టిక ఆహారం దొరుకుతుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు పోషక ఆహారం లభించి బలంగా, ఆరోగ్యకరంగా ఉంటారని ఆమె సూచించారు. అలాగే వేసవికాలంలో తల్లులు, బాలింతలు, గర్భిణులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజపేయి నగర్ అంగనవాడి కేంద్రం కార్యకర్తలు సుభాషిని, సరస్వతి, వెంకటమ్మ మరియు ఆయాలు పాల్గొన్నారు.

# బాధితుల చెంతకే భరోసా
### బాధితులకు భరోసాగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి
### నలుగురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.65 లక్షల సహాయం

**పులివెందుల, ఏప్రిల్ 13 , ప్రభాత వార్త :**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో మరోసారి తమ కట్టుబాటును చాటుకున్నారు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి. వారి ఆదేశాల మేరకు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసురారెడ్డి, దేవస్థాన చైర్మన్ రమణా రెడ్డి తదితరులు పులివెందుల పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా, నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.1,65,484 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అవసరమైన ఆర్థిక సహాయం త్వరిత గతిన అందేలా చర్య లు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అలాగే, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు చేరేలా పారదర్శకంగా చర్యలు కొనసాగిస్తున్నామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టు కోవడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోపురి దేవాలయం చైర్మన్ ఓ. రమణారెడ్డి, కడప పార్లమెంట్ మాజీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, గంగిరెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి, ఓ. శ్రీనివాసులు రెడ్డి, మల్లెల శీను తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# జ్యోతిలో బండలాగుడు పోటీలు

**సిద్దవటం ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

గంగమ్మ జాతర సందర్భంగా సోమవారం వృషభ రాజములచే నిర్వహించిన బండలాగుడు లాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. మొదటి బహుమతి రూ. 1,00,116 వేలు రెండవ బహుమతి రూ. 70,116 వేలు విరాళ దాతలు విన్నపురెడ్డి రవిశంకర్ రెడ్డి, జ్యోతి శివారెడ్డి, పిన్నపురెడ్డి రాజా భార్గవ్ రెడ్డి లు మార్తుల వెంకట సుబ్బారెడ్డి ఎడ్లు 1801. 3 అడుగులు లాగి మొదటి బహుమతిని, కోనేపల్లి ఇందిరా రెడ్డి రెండవ బహుమతిని కైవసం చేసుకోగా దాతలు నగదును అందజేశారు. 3వ బహుమతి రూ. 45,116, విరాళ దాతలు పిన్నపురెడ్డి చెన్నారెడ్డి, పిన్నపురెడ్డి రామమూర్తి రెడ్డి లు మార్తుల వెంకట సుబ్బారెడ్డికి అందజేశారు. 4వ బహుమతి రూ. 25,116, విరాళ దాతలు చిన్న వెంకట సుబ్బారెడ్డి కట్టుబడి రోలికి అందజేశారు. 5వ బహుమతి రూ. 15,116, బోవిళ్ళ నరేష్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి లు బొజ్జా విద్యా ఓబుల్ రెడ్డిలకు నగదు బహుమతులను ఎడ్ల యజమానులకు అందజేశారు. గంగమ్మ జాతరలో సోమవారం జరిగిన బండలాగుడు పోటీల్లో ఆరుజతల ఎడ్లు పాల్గొన్నాయి. తోగరచేటి సాయి ధనుష్ శర్మ, పెద్ద చీపాడు గ్రామం, చాపాడు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. మార్తల వెంకట సుబ్బారెడ్డి, రంగసాయి



పల్లి, ప్రొద్దుటూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా. కట్టుబడి రోలి, అలగనూరు గ్రామం, మిడుతూరు మండలం, నంద్యాల జిల్లా. బొజ్జా విద్యా ఓబుల్ రెడ్డి, రూకవారి పల్లి, వైఎస్ఆర్ కడప జిల్లా. కొనేపల్లి ఇందిరా రెడ్డి, ఆకుం పల్లి గ్రామం, అనంతపురం జిల్లా. మార్తుల వెంకట సుబ్బారెడ్డి, రంగసాయి పల్లి, ప్రొద్దుటూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన ఎడ్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగాయి.

## రోడ్డును మరమ్మత్తులు చేయించిన ఎస్ఐ

**కలసపాడు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

మండలంలోని కలసపాడు నుంచి గిద్దలూరుకి వెళ్లే ఆర్ అండ్‌బి రహదారిలో భారీ వాహనాలు వెళ్లి ఆర్ అండ్ బి రోడ్డు గుంతలమై ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుందని తెలుసుకొని వెంటనే కలసపాడు ఎస్ఐ సుభాన్ సోమవారం రాత్రిఆర్ అండ్ బి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన ఎస్ఐ సుభాన్ ను కలసపాడు ప్రజలు అభినందించారు.

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మండలంలోని పోరుమామిళ్ల రోడ్డులో సోమవారం ఎస్ఐ సుభాన్ వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు ఆర్సీలు లేకున్న, ఎలిమెంట్ లేకుండా ఫైన్లు వేస్తూ వారికి సూచనలు ఇచ్చారు. అలాగే ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం




**దువ్వూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంతో రైతుల యొక్క భూ సమస్యలు పరిష్కారం అవుతాయని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దువ్వూరు, దాసరి పల్లె గ్రామాల్లో 5వ విడత భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా రెండు గ్రామ సచివాలయాల్లో రైతులచే సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్క రైతు తమ పొలాలను రీ సర్వే చేసుకోవాలని ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు రెవెన్యూ గ్రామంలో ముగ్గురితో కూడిన టీములను ఏర్పాటు చేశామని, ప్రతిరోజు 35 ఎకరాలు కొలతలు వేయవలసి ఉంటుందని, వాటిని పరిశీలించిన అనంతరం రికార్డుల ద్వారా తనిఖీ చేసి నిజమైన రైతు పేరు నమోదు చేస్తామని తెలిపారు. రీ సర్వేలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే చేయించుకోవాలన్నారు. గ్రామ సర్వేయర్లు తమ పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతు తప్పనిసరిగా అక్కడే ఉండి రీ సర్వే చేయించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ తహసిల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు మునిస్వామి, జోహరుద్దీన్, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు



**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ పోలీస్ నిబంధనలు పాటించాలని అర్బన్ సీఐ రామకృష్ణ అన్నారు, సోమవారం సాయంత్రం నెల్లూరు రోడ్డు లో విస్తృతంగా అర్బన్ సీఐ రామకృష్ణ వివాహనాల తనిఖీ చేపట్టారు, ఓవర్ లోడుతో వెళ్తున్న ఆటోను ఆపి అందులో ఉన్న ప్యాసింజర్ ని దింపి ఆటో డ్రైవర్ కు సలహాలు సూచనలు ఇచ్చారు, అనంతరం సిఐ రామకృష్ణ మాట్లాడుతూ వాహనాలు తోలే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు, టూవీలర్ వాహనాలలో వెళ్లే వాహనదారులు నాణ్యమైన హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడం వలన ప్రాణాప్రాయం నుండి తప్పించుకోవచ్చు అన్నారు, అలాగే కార్లు ఇతరత్రా వాహనాలు తోలే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు,మద్యం సేవించి వాహనాలు నడపడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఓవర్ ట్రాక్ చేయడం లాంటివి చేయడం వలన ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు, కావున వాహనదారులు ప్రతి ఒక్కరు పోలీస్ నిబంధనలు పాటించి అతివేగాన్ని తగ్గించి నెమ్మదిగా వాహనాలు వెళ్లడం వలన సురక్షితంగా గమ్యం చేరుకోగలుగుతారని వాహనాల తనిఖీలో పలువురు వాహనదా రులకు సిఐ రామకృష్ణ తెలియజేశారు, అనంతరం పత్రాలు లేని వాహన దా రులకు జరిమానా విధించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేష్ హోంగార్డు లక్ష్మీనారాయణ పలువురు పాల్గొన్నారు.

## తక్షణమే అర్జీలను పరిష్కరించాలి



**దువ్వూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలని మండల తాసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్బారెడ్డితో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అలాగే ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికతో జలధార అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం సిద్ధం చేసిందని దానిపై ప్రతి ఒక్క అధికారి దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపుతున్నామని వాటిని పరిష్కరించే బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఏపీఓ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

**కలసపాడు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

దేశ చరిత్రలో యావత్ భారతీయులు సగౌరవంగా జరుపుకునేది బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి. పసితనం నుండి బుడిబుడి నడకలతో, పలకా బలపంపట్టిన అంబేద్కర్ ప్రాథమిక దశ నుండి స్కూల్ ఫైనల్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యి, దళిత జాతికి ఆశా కిరణమయ్యారు. తొలి పోరాటం చౌదార్ చెరువు నుండి నీరు తాగడం దగ్గర నుండి ప్రారంభమై, ఉ ద్యమ కెరటంలా దళిత జాతులకు హక్కులు సాధించిపెట్టారు. రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా, సమానత్వంతో కూడిన, రాజ్యాంగాన్ని రచించి, దేశ ప్రజలకు అందించారు. కేంద్ర మంత్రిగా ఆయన మహిళా చట్టాలు రూపొందించి, పార్లమెంటులో ప్రవేశపెడితే, బిల్లు వీగిపోయింది. నేడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి. నేడు దేశమంతా నినాదాలు మ్రోగనున్నాయి.

# ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి





**పెండ్లిమర్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో సోమవారం ఎస్సీ,ఎస్టీలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ ఉత్సవ్ (సోలార్‌ను) కార్యక్రమాన్ని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ సోలార్ సిస్టంను ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరెంటు కన్నా సోలార్ చాలా ఉపయోగమని తద్వారా ఆర్థికంగా వృద్ధి చెందుతారన్నారు. సోలార్‌ను తడి బట్టతో శుభ్రం చేసుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీలకు ఇబ్బందులు కలగకుండా ఈసోలార్ సిస్టంను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిసేవ్యా నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, కిశోర్‌రెడ్డి, అన్నమయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ..





**యర్రగుంట్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

యర్రగుంట్ల కడప రోడ్డులో మహారాజ్ చత్రపతి శివాజీ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహాన్ని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, గిరిజానంద స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సేవా సమితి కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షుడు మలిరెడ్డి మధుసూదన్ రెడ్డి. మేకల జగన్మోహన్ రెడ్డి. యాడ్ ఛైర్మన్ నాగరాజు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కోలాటం, నృత్య ప్రదర్శనలు తిలకించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ-నివారణ చర్యలపై అవగాహన



**పెండ్లిమర్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్లటూరు గ్రామంలో వైద్యాధికారి ఆదేశాల మేరకు 'వడదెబ్బ-నివారణ జాగ్రత్తలు' గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్ఈవో శ్రీదేవి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ఉపాధి కూలీలు మరియు పొలాల్లో పనిచేసే వారు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలు బయట పనులు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4 గంటలపైన చేసుకోవాలన్నారు. అత్యవసరంగా బయటకు రావాల్సి వస్తే గొడుగు, తలపాగా, తెల్లని నూలు వస్త్రాలు తలకు చుట్టుకోవాలన్నారు. ఎక్కువగా నీరు తాగాలని, ఓఆర్ఎస్, టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు ఎసేవించాలన్నారు. వడదెబ్బ తగిలితే వెంటనే ప్రథమ చికిత్స చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సుమలీల, ఏఎన్ఎం శ్యామల, ఆశా, కల్పన పాల్గొన్నారు.

## హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తాం

**బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

బద్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్, టిడిపి నాయకులు షేక్ జహంగీర్ భాష లను నియమించారు,సోమవారం స్థానిక సీమ్నాక్ ప్రభుత్వ ఆసుపత్రిలో వారు పలువురు డాక్టర్స్ హాస్పిటల్స్ సూపర్డెంట్ ను కలిశారు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లుగా ఎంపిక అయినవారికీ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహేష్, డాక్టర్ ప్రత్యూష మరియు పలువురు ఆసుపత్రి సిబ్బంది వారిని సాధర్వంగ ఆహ్వానం పలికి శాలువా పూలమాలలతో సత్కరించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ క్రాంతి కుమార్, షేక్ జహంగీర్ భాషాలు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంత ప్రజలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు, తమకు ఈ అవకాశం కల్పించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వారు తెలిపారు, అనంతరం డాక్టర్ క్రాంతి కుమార్, జహంగీర్ భాషలకు పట్టణంలో పలువురు డాక్టర్లు, నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పలువురు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**పులివెందుల ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

పులివెందుల నియోజక వర్గంలో పేదల సొంతింటి కలను నెరవేర్చడమే తమ ప్రధాన లక్ష్యమని నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ పులివెందుల, వేంపల్లె, సింహాద్రిపురం పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్నప్పటికీ ఇల్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలనీ కోరారు. ప్రభుత్వం తరఫున ఇళ్ల పట్టాలు అందించి, హౌసింగ్ పథకాల ద్వారా ఇళ్ల మంజూరు చేయించడం పార్టీ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తులపై అధికారులు సమీక్ష నిర్వహించారని, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నా మని చెప్పారు. నియోజక వర్గంలో భూమి లభ్యతపై ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయమని ఆదేశించినట్లు వెల్లడించారు.వేంపల్లె ప్రాంతంలో భూమి కొరత ఉన్నందున సుమారు 15 నుంచి 20 ఎకరాల భూమిని సేకరించి, అవసరమైతే ముఖ్యమంత్రితో చర్చించి కొనుగోలు చేస్తామని తెలిపారు. లేఅవుట్లు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇళ్లు కల్పించడమే తమ బాధ్యత అని స్పష్టం చేశారు. జగనన్న కాలనీలలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల విషయంపై స్పందిస్తూ, కాంట్రాక్టర్లు అధిక బిల్లులు తీసుకుని పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. దీనిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొత్త సంస్థ పనులను చేపట్టిందని, సుమారు 1500 నుంచి 1800 ఇళ్లను వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇక గతంలో కొంత మంది వద్ద బలవంతంగా వసూలు చేసిన రూ.35,000 నగదు మున్సిపల్ కమిషనర్ జాయింట్ అకౌంట్‌లో ఉందని, ముఖ్యమంత్రితో మాట్లాడి ఆ డబ్బును తిరిగి పేదలకు అందించే ప్రయత్నం చేస్తామని బీటెక్ రవి హామీ ఇచ్చారు. అంతకు మునుపు ఆర్డీవో కార్యాలయంలో నందు ఆర్డీవో మరియు తహసిల్దార్ తదితర రెవెన్యూ సిబ్బంది తో బీటెక్ రవి స్థానిక నాయకు లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ అమలు అవుతున్నాయా లేవా అని సమీక్షించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి అధికారులతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారునికి అందెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎల్ సి చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేంపల్లి మండల కన్వీనర్ మునీ రెడ్డి వివిధ మండలాల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షి స్తున్న ఆర్డీవో, బీటెక్ రవి.



మీడియాతో మాట్లాడుతున్న నియోజకవర్గ బీటెక్ రవి